క్లుప్తంగా

శ్రీలక్ష్మీ చెన్నకేశస్వామి వార్షిక బ్రహ్మోత్సవం

మానవపాడు: మండలంలోని బోరవెల్లిలో సోమవారం నుంచి శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని గ్రామ పెద్దలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు ధ్వజరోహణ, దేవత్వాహ్వనం, 23న పందిరిపూజ, కల్యాణం, రాంగజవాహన ప్రభ, 24న నిత్యారాధన, హోమం, 25న ఆరాధన, హోమం, గరుడప్రభసేవ, 26న పార్వేట, అశ్వహనప్రభ, 27న అవబృందం, శ్రీచక్రస్నానం, శ్రీపుష్పయాగం, ధ్వజరోహణ, గరుడోద్వాసన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దొడ్డి కొమురయ్య సినిమా అద్భుత ఘట్టం



గద్వాల అర్బన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి దిక్సూచిగా నిలిచిన దొడ్డి కొమురయ్య సినిమా ప్రజలు నిర్మించడం అద్భుత ఘట్టమని ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ కొనియాడారు. ఆదివారం గద్వాల పట్టణంలోని వాల్మీకి భవనంలో దొడ్డి కొమురయ్య సినిమా డైరెక్టర్ సేనాపతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సినిమా నిర్మాణ అడక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా సిరిగిరి కృష్ణ, అడక్ కమిటీ కన్వీనర్ దానయ్య, కో–ఆర్డినేటర్ నాగన్నలను ఎన్నుకున్నారు. వారికి వివిధ సంఘాల నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు మధుసూదన్ బాబు, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా జాయింట్ సెక్రటరి మహదేవ యాదవ్, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్, రజక నర్సింహులు, రామకృష్ణ, వెంకటరమణ ఉన్నారు.

రాష్ట్ర సదస్సుకు తరలిన టీజేఎస్ నాయకులు



గద్వాల అర్బన్: రాష్ట్ర విభజన హామీలు– కేంద్ర ప్రభుత్వ విక్షతపై ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు తెలంగాణ జనసమితి నాయకులు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. గద్వాల పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద టిజేఎస్ జిల్లా కన్వీనర్ అలూరు ప్రకాష్‌గౌడ్ జెండా ఊపి సదస్సుకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని, వెంటనే రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తరలివెళ్లిన వారిలో రామ్మోహన్, వీరభద్రప్ప, మహబూబ్ బాషా, ఇస్మాయిల్, రాజు ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



ధరూరు: మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఎస్‌ఐ శివానందంగౌడ్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని రేవుపల్లి సమీపంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రాస్‌రోడ్డు వద్ద ఎస్‌ఐ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు తమ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకునేందుకు మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దన్నారు. మద్యం తాగి నడిపిన వారికి జరిమానా విధించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని సూచించారు.

ధర్నాను జయప్రదం చేయాలి

గట్టు: జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సోమవారం నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ కోరారు. కుర్వ సామాజిక వర్గానికి ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే జీఓ నెంబర్ 19ని రద్దు చేయాలని ధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో దళితులు ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని కోదండాపురంలో బోయ శ్రీరాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు నీలి శ్రీనివాసులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. కొండేరులో మేస్త్రీ ముష్టి మధు అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు రూ.5వేల ఆర్థిక సాయం చేశారు.

ప్రయాణికుల పాట్లు

- సూచిక బోర్డుల్లేని ప్రధాన రోడ్లు
- దారితప్పుతున్న వాహనాలు
- పట్టించుకోని అధికారులు



సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశం



మెలికలు తిరిగిన సూచక బోర్డు

అయిజ: ప్రాంతాల సరిహద్దులను సూచించేందుకు, మధ్య దూరం తెలియజేసేందుకు సంబంధిత అధికారులు ప్రధాన రోడ్లకు ఇరువైపుల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా ఏ రాష్ట్రానికి, ఏ ప్రాంతానికి, ఎటువైపు వెళ్లాలో, అది ఎన్ని కి.మీ.దూరం ఉందో ప్రయాణికులకు అర్థమవుతుంది. మండలంలో ఆర్అండ్‌బీ అధికారులకు మాత్రం ఇవేవీ పట్టడంలేదు. కొన్నేళ్లుగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ ప్రాంతానికి ఎటువైపు వెళ్లాలో తెలియక, ఏ రోడ్డుపై వెళ్తే ఎన్ని కి.మీ. దూరం ఉంటుందో అంచనా లేక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

తికమక పెడుతున్న ప్రధాన కూడళి..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లేందుకు మండల కేంద్రంలో మూడు రోడ్ల ప్రధాన రహదారులకు సంబంధించిన కూడళి ఉంది. అధికారులు కనీసం అక్కడ కూడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. మండల కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నడుమ పులికల్–నాగలదిన్నెల మధ్య తుంగభద్ర నదిపై వంతెన నిర్మించారు. మండల కేంద్రంలో సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయంలో నాగలదిన్నె బ్రిడ్జికి చేరుకోవాల్సిన ప్రయాణికులు కర్నూలు రోడ్డుపై వెళ్లి పోతున్నారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన ప్రయాణికులు కర్ణాటక రాష్ట్రానికి చేరుకునేందుకు బదులుగా మండల కేంద్రంలో కర్నూలు రోడ్డుపై వెళ్లి తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి వెళ్తున్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిన ప్రయాణికులు తెలంగాణ రాష్ట్రంలోని గద్వాలకు చేరుకుంటున్నారు. కర్ణాటక నుంచి వచ్చి తెలంగాణ రాష్ట్రంలోకి వెళ్లాల్సిన ప్రయాణికులు కర్నూల్ రహదారిపై వెళ్లి ఆంధ్రప్రదేశ్ చేరుకుంటున్నారు. దీని వల్ల ప్రయాణికుల వాహనాలకు ఇంధనం వృథా అవుతూ కాలయాపన జరుగుతోంది. సమయానికి గమ్యం చేరుకోకపోవడంతో అనేక అనర్థాలకు దారితీస్తోంది. అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరు కాలేదు..

సూచిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు కాలేదు. సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. రోడ్లకు మరమ్మతులు నిర్వహించే సమయంలో కొన్ని నిధులను సూచిక బోర్డులకు ఖర్చుపెట్టి త్వరలో ఏర్పాటు చేస్తాం.

– కిరణ్ కుమార్, ఆర్అండ్‌బీ డీఈ

సరైన చిరునామా చెప్పడం లేదు



రోడ్ల పక్కన సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయంలో ప్రమాదాలకు గురైన వారు 108కు ఫోన్ చేసి సరైన చిరునామా చెప్పలేకపోతున్నారు. దాని వల్ల అంబులెన్స్ సంఘటన స్థలానికి సరైన సమయంలో చేరుకోలేకపోతోంది. సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

– శ్రీధర్, 108 సిబ్బంది

మార్గమధ్యలో వాహనాలు నిలుస్తున్నాయి..



కర్నూలు, రాయచూర్ రోడ్డుపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయంలో ప్రయాణికులు తాము వెళ్లాల్సిన గమ్యస్థానానికి వెళ్లకుండా మరెక్కడికో వెళ్లిపోతున్నారు. దాని వల్ల ఇంధనం వృథా అవుతోంది. తిరిగి వెనక్కు వచ్చే సమయంలో మార్గమధ్యలో పెట్రోల్, డీజిల్ అయిపోవడంతో రోడ్లపై వాహనాలు నిలిచి పోతున్నాయి. అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

– మహేష్, ఈడుగోనిపల్లి

రాత్రి సమయంలో చెప్పేవారు ఉండరు..



ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు సూచిక బోర్డులు లేకపోవడంతో దారితప్పి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. రాత్రి సమయంలో ఇలా జరుగుతోంది. కనీసం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ భవనం ముందు ఒక బోర్డు పెట్టినా ప్రయాణికులకు కొంత అవగాహన ఉంటుంది. అధికారులు స్పందించడం లేదు.

– మహబూబ్, అయిజ

లెనిన్ స్ఫూర్తితో పోరాటం చేద్దాం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



అలంపూర్‌లో లెనిన్‌కు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

గద్వాల అర్బన్: నియంతలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్య పోరాటాలు చేయడమే మహనీయులు లెనిన్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. ఆదివారం గద్వాల పట్టణంలోని పాతబస్టాండులో లెనిన్ శతవర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఉత్పత్తిని సృష్టించి కార్మిక వర్గానికి వాటి ఫలాలు దక్కడం కోసం శ్రామిక రాజ్య స్థాపనకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. లెనిన్ స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్‌జీవో భవనంలో కార్మిక, ప్రజాసంఘాలు, బహుజన రాజ్య సమితి నాయకులు లెనిన్ శత వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పేరు నర్సింహ, గజేంద్ర, తిరుపతి, బహుజన రాజ్యసమితి అధ్యక్షుడు వాల్మీకి, వినోద్, శివకుమార్, టీపీఎఫ్ అధ్యక్షుడు ప్రభాకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సీఐటీయూ నాయకులు రంగన్న, ఆంజనేయులు, నర్సింహులు ఉన్నారు.

సమ సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి

అలంపూర్: సమ సమాజ నిర్మాణానికి లెనిన్ చేసిన కృషి ఎనలేనిదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాజు అన్నారు. అలంపూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో లెనిన్ శత వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరసింహ, నాగరాజు, ఆశన్న, సిద్దయ్య, ఏలీయా, మాలిక్ బాషా, ఆటో డ్రైవర్లు నరసింహ, వెంకటేష్, కుమార్, రాముడు, రవి, రాముడు, రఫిక్ ఉన్నారు.

మానవపాడు: ప్రపంచ కార్మిక వర్గ నేత లెనిన్ అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు అన్నారు. మండల కేంద్రంలో లెనిన్ శత వర్ధంతిసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ మాలిక్‌బాషా, మహబూబ్‌బాషా, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

అయిజ: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు వివిధ సంఘాల నాయకులు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పౌరహక్కుల సంఘం నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వినోద్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆంజనేయులు, కిష్టన్న, అంజన్న, నరసింహులు, మారెప్ప పాల్గొన్నారు.



మానవపాడులో..



అయిజలో..

పెద్దచింతరేవుల ఆలయాన్ని సందర్శించిన స్వామిజీ



ధరూరు: మండలంలోని పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆదివారం వ్యాసరాజ మఠ్‌కు చెందిన విద్యాధీశస్వామి వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ ధర్మకర్త గిరిరావు, ఆలయ కమిటీ సభ్యులు స్వామి జీకి ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.

పంచలోహాలతో రాముడి గుడి



కల్వకుర్తిరూరల్: సూక్ష్మకళకు పెట్టింది పేరైన శేఖరాచారి మరోసారి తన కళను ప్రదర్శించారు. అయోధ్యలో శ్రీరామచంద్రుని ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా 9 గ్రాముల పంచలోహంతో అయోధ్య రాముడి గుడి నిమూనాను తయారుచేశారు. రాగి, వెండి, బంగారాన్ని ఉపయోగించి అంగుళం పొడవులో శ్రీరాముని గర్భగుడి నమూనా, రాముని విల్లు, కలశం, అక్షతలను, శ్రీరాముని పాదుకలను తయారు చేసి అందరి మన్ననలు పొందాడు. విశ్వకర్మ సభ్యుల ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నమూనా ఆలయాన్ని పంపిస్తున్నట్లు శేఖరాచారి పేర్కొన్నారు.

ఉచిత కోచింగ్ ప్రారంభం

కందనూలు: పట్టణంలో డిగ్రీ కళాశాలలో 'తెనుగోళ్ల విద్యావంతుల వేదిక' అధ్యక్షుడు పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గురుకుల కోచింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి, పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా కోచింగ్ ఇస్తునట్లు పేర్కొన్నారు. మెటీరియల్‌కు కూడా అందిస్తామన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, మండల కార్యదర్శి రాములు, గువ్వలి రాములు, సుధాకర్, లక్ష్మణ్, లక్ష్మయ్య, చెన్నకేశవులు, పంచాయతీ సెక్రెటరీ బాలరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ చైర్మన్‌కు సన్మానం

పెద్దకొత్తపల్లి: మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాసులు నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదివారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, దండు చంద్రయ్య, సర్పంచ్ రాములాల్, డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రయ్య, ఖాజా, బాలస్వామి, బాల్‌నారాయణ, కృష్ణయ్య, శివశంకర్ పాల్గొన్నారు.

రాయచూర్ రోడ్డులో పెరిగిన రద్దీ

- ఉదయం, సాయంత్రం వేళల్లో ట్యాంకర్లతో నీటిని చల్లాలని వేడుకోలు



ధరూరులో రాకపోకలు పెరగడంతో ఎగసిపడుతున్న దుమ్ము

ధరూరు: గద్వాల–రాయచూర్ రహదారిలోని ధరూరులో ఎగసిపడుతున్న దుమ్ముతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల రాకపోకలు మరింత పెరగడంతో దుమ్ము సమస్య మరింత పెరిగింది. ఇటీవల క్రిష్ణా వద్ద బ్రిడ్జి మరమ్మతుల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి వయా మక్తల్ మీదుగా రాయచూర్ వెళ్లే వాహనాలు, రాయచూర్ నుంచి అటు వెళ్లే వాహనాలను గద్వాల మీదుగానే మళ్లించడంతో సమస తీవ్రమైంది. స్థానిక వైఎస్సార్ చౌరస్తా నుంచి రైస్ మిల్ వరకు బీటీ లేచిపోయి మట్టి రోడ్డుగా మారడంతో వాహన రాకపోకల సమయంలో దుమ్ము సమస్య మూడేళ్లుగా వెంటాడుతోంది. మూడేళ్లుగా ఆర్అండ్‌బీ అధికారులకు విన్నవిస్తున్నా.. పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే మార్గంలోని గద్వాల మండలం గోనుపాడు వద్ద గత ఏడాది వేసినట్లుగా సీసీ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చూపించాలని వాహనదారులు కోరుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్యాంకర్లతో నీటిని చల్లించాలని కోరుతున్నారు. తద్వారా కొంతైనా దుమ్ము సమస్య తీరుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.



ఈద్గా పనులు పూర్తి చేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత



ఈద్గా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

గద్వాల అర్బన్: అసంపూర్తిగా ఉన్న ఈద్గా పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. గద్వాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఈద్గా పనులను ఆదివారం ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రూ.2.25కోట్ల వ్యయంతో ఈద్గా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న పవిత్ర మాసంలోగా ఈద్గా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అదనపు నిధుల, ఈద్గా ప్లాట్‌ఫాం, స్థల విస్తీర్ణం తదితర వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ యూసుఫ్, నాయకులు శంకర్, మధుసూదన్ బాబు, తుమ్మల నర్సింహులు, ఇసాక్, మహిబూద్, ముజాహిద్, ఇలియాస్ తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితాను పరిశీలించిన ఆర్డీఓ



అమరవాయిలో ఓటర్‌లిస్ట్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ చంద్రకళ

మానవపాడు: తప్పులు లేకుండా ఓటరు తుది జాబితాను రూపొందించాలని ఆర్డీఓ చంద్రకళ సూచించారు. ఆదివారం మండలంలోని అమరవాయి, మానవపాడు గ్రామాలలో ఓటరు జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డబుల్ ఓటరు జాబితా లేకుండా మరణించిన ఓటర్లను పరిశీలించి, మరణ ధ్రువీకరణ పత్రం తీసుకోని జాబితాలో వారి పేరును తొలగించాలన్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఆరాతీశారు. వాటిని పరిశీలించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జుబెర్‌మొహిన్‌ద్దీన్, ఆర్‌ఐ రజనీకాంత్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాములోరి అక్షతలు పంపిణీ



కుచినెర్లలో అయోధ్య రాముడి అక్షతలు పంపిణీ చేస్తున్న గ్రామ పెద్దలు



కోతులగిద్దలో అక్షతల పంపిణీలో పాల్గొన్న భక్తులు

కేటీదొడ్డి: అయోధ్య నుంచి వచ్చిన రాములోరి పూజిత అక్షతలు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు వైస్ఎంపీపీ రామకృష్ణనాయుడు తెలిపారు. మండలంలోని కుచినెర్లలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలోని హనుమాన్ దేవాలయంలోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షతలను శోభాయాత్ర నిర్వహించి, మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం భక్తులు ఇంటింటికీ తిరిగి అక్షతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టయ్య, వెంకటేష్‌నాయుడు, సతీష్‌కుమార్, సురేష్, గురుపాదయ్య ఉన్నారు.

ఆలయాలు ముస్తాబు

ఉండవెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో అయోధ్య రామమందిర నిర్మాణ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయాలు, రామాలయాలు ముస్తాబు చేశారు. మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయాన్ని పూలతో అలంకరించి, కాషాయ రంగుతో నింపేశారు. గ్రామాన్ని కాషాయ తొకపిట్టలతో అలంకరించారు.

ధరూరు: అయోధ్య రాముడి అక్షతలను మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఆదివారం కోతులగిద్దలో అక్షతలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉండవెల్లిలోని ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేసిన భక్తులు

దేవాలయ పూజారులకు వస్త్రదానం



వస్త్రదానం పొందిన పూజారులు

గద్వాల: శ్రీమాన్ మధ్వాచార్యులు మహాసంస్థానం శ్రీమద్ ఉత్తరాది మఠం సత్యాత్మ తీర్థ స్వామి ఆశీస్సులతో జిల్లా కేంద్రానికి చెందిన బ్రహ్మణసంఘం రాష్ట్ర నాయకుడు, మాజీ కౌన్సిలర్ భీంసేన్‌రావు ఆలయాల పూజారులకు వస్త్రదానం చేశారు. న్యాయవాది దివంగత చౌక్సిస్ వెంకట్రావు వారి ధర్మపత్ని కమలమ్మల జ్ఞాపకార్థం ఆదివారం స్థానిక భీంనగర్‌లోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో పూజారులకు వస్త్రదాన చేశారు. జిల్లాలో ఉన్న అన్ని ఆలయాలలో విధులు నిర్వహిస్తున్న పండితులు, పూజారులకు భీంసేన్‌రావు వస్త్రదానం చేశా రు. కార్యక్రమంలో డాక్టర్ కిషన్‌రావు, డాక్టర్ రామారావు, లక్ష్మణ్‌రావు, గురురాజరావు, గోపాలరావు, భీంసేన్‌రావు పాల్గొన్నారు.

నేటినుంచి సుందరగిరి ఉత్సవాలు



కొలువుదీరనున్న ఉత్సవ విగ్రహాలు

కొత్తకోట రూరల్: మండలంలోని అప్పరాల శివారులో గల సుందరగిరి గుట్టపై వెలిసిన పరమేశ్వర స్వామిడి బ్రహ్మోత్సవాలు, జాతర సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ అర్చకులు పరమేష్, విజయ్, సంపత్ తెలిపారు. ప్రతి ఏడాది పుష్యమాసంలో పౌర్ణమికి దగ్గరగా ఉండే సోమవారం స్వామివారి ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడి అనవాయితీ. జాతర సందర్భంగా ఆదివారం రాత్రి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను సుందరగిరి గుట్టపైకి పల్లకీ సేవలతో తీసుకొస్తారు. ఉదయం స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు, మహానైవేద్యం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించడంతో పాటు రాత్రి 9గంటల కు స్వామి వారికి నందికోళ్ల సేవ ఉంటుందని, జాతరకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్ర మం ఉంటుందని ని ర్వహకులు పేర్కొన్నారు.